రామాయ'పట్నం' పోర్టు కీలకం..!

- ◆నెల్లూరు జిల్లాలో గూడూరు నియోజకవర్గం
- ◆ప్రకాశంలో కందుకూరు
- ◆తుదిదశకు విభజన ప్రక్రియ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం గతంలో జిల్లాల విభజనలో ఆచీ తూచీ అడుగు లేసింది. వైసిపి ప్రభుత్వం రెండేళ్లు ప్రక్రియ జరిపింది. 2024 ఎన్నికలకు ముందు .రాష్ట్రంలోని 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజన చేసింది. అప్పట్లో . రాష్ట్రంలోని అన్ని జిల్లాలో రెండు జిల్లాలుగా ఏర్పాటు చేశారు. ఒక్క నెల్లూరు జిల్లాను మాత్రమే జిల్లాను రెండుగా చేశారు. జిల్లాలో గూడూరు, నెల్లూరు, ఆత్మకూరు, నాయుడుపేట, కావలి, వీటిలో నెల్లూరు, ఆత్మకూరు, కావలి డివిజన్లు కలిపి, కందుకూరు నియోజకవర్గాన్ని చేర్చి నెల్లూరు జిల్లాగా ఏర్పాటు చేశారు. గూడూరు, నాయుడుపేట డివిజన్లను తిరుపతి బాలాజీ జిల్లాలో చేర్చారు. మొత్తం 46 మండలాలు. నెల్లూరు రూరల్ మండలాలు ప్రస్తుతం 33 నెల్లూరు జిల్లాకు సంబంధించినవి. ఐదు మండలాలు ప్రకాశం జిల్లావి కలిపి 38 మండలాలతో నెల్లూరు జిల్లా ఏర్పాటు చేశారు. 17 మండలాలు తిరుపతి జిల్లాలో కలిశాయి. తిరుపతి నుంచి 7 కొత్త మండలాలు నాయు డుపట డివిజన్‌లో కలిశాయి. ఇప్పుడు గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులోనూ, కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపడానికి ఏర్పాట్లు జరుగు తున్నాయి. ఇక్కడే సమస్య వచ్చింది. రామా యపట్నం పోర్టు, బిపిసిఎల్ ప్రాజెక్టులను నెల్లూరు జిల్లాలో కలపాలని ఇక్కడ నుంచి డిమాండ్ ఉంది. సర్వం సిద్ధం చేసిన అధికారులు ఈ రెండు ప్రాజెక్టుల వద్దే సమస్య వచ్చింది. ముఖ్యమంత్రి తీసుకునే నిర్ణయమే మిగిలింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులో చేర్చడానికి చకచక ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇప్పటికే కేబినెట్ మంత్రులతో ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మంత్రుల ఉప సంఘంకు అనేక ఫిర్యాదులు, విన్నపాలు అందాయి. అందుకు అనుగుణంగా నివేదికలు సిద్ధం చేసుకున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గూడూరు నియోజకవర్గం మండలాలు, ఏయే మండలాలు జిల్లాలో చేరుతాయి. జనాభా, ఇతర భౌగోళిక స్వరూపాన్ని తెప్పించుకున్నారు. 15 రోజుల క్రితం కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రభుత్వానికి నివేదిక పంపారు. గతంలో గూడూరు డివిజన్ సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి నెల్లూరులో ఉండేవి. వాటిని గత ప్రభుత్వం తిరుపతి జిల్లాలో చేర్చింది. అందులో ఇప్పుడు కేవలం గూడూరు నియోజకవర్గాన్ని మాత్రమే నెల్లూరులో కలపనున్నారు. గూడూరు మున్సిపాలిటీ, గూడూరు రూరల్, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాలను నెల్లూరులో కలిపేందుకు అవసరమైన ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇదే క్రమంలో గతంలో ప్రకాశం జిల్లా నుంచి నెల్లూరులో కలిసిన కందుకూరును తిరిగి అక్కడకు చేర్చనున్నారు. ఈ విషయంలో కందుకూరు నేతలకు చంద్రబాబునాయుడు గతంలోనూ హామీ ఇచ్చారు. ప్రస్తుతం కందుకూరు నియోజ కవర్గంలో లింగసముద్రం, వలేటివారిపాళెం, గుడ్లూరు, ఉలవపాడు మండలాలున్నాయి. ఇందుకు సంబంధించి అధికారుల నుంచి ప్రభుత్వం సమగ్ర నివేదిక తెప్పించుకున్నారు. ఒక దశలో గూడూరును జిల్లాగా మార్చుచేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరిగింది. జిల్లాలోని ఆధికారపార్టీ నేతలు, స్థానిక ఎంఎల్ఎ కోరిక మేరకు నెల్లూరు జిల్లాలో కలపడానికి సిద్ధమయ్యారు. గూడూరు నుంచి నెల్లూరుకు కేవలం 30 నుంచి 50 కిలో మీటర్లు దూరం ఉంది. ప్రస్తుతం తిరుపతి సుమారు 100 నుంచి 120 కిలో మీటర్లు ఉంది. కందుకూరు నుంచి నెల్లూరుకు 100 కిలో మీటర్లు ఉండగా ఒంగోలు తక్కువగా ఉంది. అటు, ఇటు వైపు ప్రజలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. త్వరలో ఈ మార్పు జరగనున్నట్లు సమాచారం.

రామాయ'పట్నం' పోర్టు కీలకం..!

ఒకప్పుడు నెల్లూరు జిల్లా ఇప్పుడు పూర్తిగా మారిపోయిన విషయం తెలిసిందే. శ్రీహరికోట, నేలపట్టు, వెంకటగిరి చేనేత అంతా తిరుపతి జిల్లాకు చేరింది. ప్రస్తుతం ఉంది కృష్ణపట్నం పోర్టు మాత్రమే. ఒక దశలో సర్వేపల్లి నియోజకవర్గాన్ని తిరుపతిలో కలుపుతారనే ప్రచారం జరిగింది. ప్రస్తుతం గూడూరు నెల్లూరులోనూ, కందుకూరు ప్రకాశంలోనూ కలపడానికి సర్వం సిద్ధం చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం కావలి కేంద్రంగా చేవూరు ప్రాంతంలో రామాయపట్నం పోర్టు నిర్మాణం జరుగుతోంది. అందుకు సంబంధించి భూసేకరణ చేశారు. గత ప్రభుత్వం ఇందుకోసం రూ.3800 కోట్లు ఖర్చుచేస్తున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం బిపిసిఎల్ ప్రాజెక్టును ఇక్కడే సుమారు రూ.95 వేల కోట్లతో నిర్మాణం చేయనుంది. సుమారు లక్ష మందికి ఉద్యోగం, ఉపాధి దొరుకుతుంది. ప్రాజెక్టుకు అనుబంధంగా అనేక ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో కందుకూరు నియోజకవర్గ పరిధిలోని రామాయపట్నంను ప్రకాశం జిల్లాలో కలపడానికి స్థానిక ప్రజా ప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల డిఆర్‌సిలో జరిగిన చర్చలోనూ కందుకూరు ప్రకాశం జిల్లాలో కలవడానికి తమకు ఎలాంటి అభ్యంతరమూ లేదని, రామాయపట్నం, బిపిసిఎల్ పరిశ్రమలు ఇక్కడే ఉండాలనే డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో గుడ్లూరు, ఉలవపాడు మండలాలను కావలి డివిజన్‌లో కలపాలనే డిమాండ్ ఉంది. ఈ విషయంలో ప్రకాశం జిల్లా నేతలు ఒప్పుకోవడం లేదు. ఉద్యోగాలు, పన్నులు, ప్రధానం కావడంతో రెండు జిల్లాల యువతకు అవకాశం కల్పించడంతోపాటు, పన్నుల విషయంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం, మంత్రివర్గ ఉపసంఘం మొత్తం నివేదిక సిద్ధం చేసినట్లు సమాచారం. కలెక్టర్ల వద్ద నివేదికలు తెప్పించుకుంది. ఇక్కడ ప్రధాన సమస్య రామాయపట్నం, బిపిసిఎల్ కావడంతో ముఖ్యమంత్రి నిర్ణయం కీలకంగా మారింది. ప్రస్తుతం అధికారపార్టీ రెండు జిల్లాలో కీలకంగా ఉండడంతో ఇరు జిల్లాల నాయకులతో సిఎం చర్చలు జరిపి నిర్ణయం తీసుకుంటారని తెల ఎస్తోంది. త్వరలో ఇందుకు సంబంధించి విధివిధానాలు రూపొందనున్నాయి.

రామాయపట్నం పోర్టు

సచివాలయాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ 35/1 రాజీవ్ గృహకల్ప సచివాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు.సచివాలయంలోని అటెండెన్స్, మూమెంట్ రిజిస్టర్, ఆన్లైన్ అటెండెన్స్ పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ కార్యదర్శులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కార్యదర్శి ఎంక్వయిరీ లేదా ఫీల్డ్ విజిట్ రెండు సందర్భంలో మూమెంట్ రిజిస్టర్ నందు తప్పకుండా నమోదు చేయాలని సూచించారు.నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ హిమబిందు 20/1 టైలర్స్ కాలనీ సచివాలయంలో తనిఖీ చేశారు.

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోనిన మోపాడు గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో రత్న జ్యోతి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఉద్యోగుల హాజరు రిజిస్టర్, మూవ్‌మెంట్ రిజిస్టర్, వాటర్ ట్యాంక్ పరిశీలించారు. సిబ్బంది పనితీరును సమీక్షించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

నెల్లూరులో..

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు

ప్రజాశక్తి -నెల్లూరు :ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు అధికారులను హెచ్చరించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం నగరానికి విచ్చేసిన ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు నగరంలోని పౌరసరఫరాల శాఖ స్టాక్ పాయింట్, ఇందిరా గాంధీనగర్ లోని రేషన్ షాపు, దర్గామిట్టలోని ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహన్ని అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ ను తనిఖీ చేసి 1/2 కేజీ చక్కెర ప్యాకెట్లలో గ్రామాల్లో చక్కెర తక్కువగా ఉండడాన్ని గుర్తించారు. హమాలీలతో జీతాల విషయమై మాట్లాడారు. చక్కెర తక్కువగా ఉన్న విషయాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార విషయంలో అశ్రద్ధగా ఉన్నా, నాణ్యతా ప్రమాణాలు పాటించక పోయినా ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.. తొలుత ఆర్ అండ్ బి అతిథి గృహంలో అధికారులతో ఫుడ్ కమిషన్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఫుడ్ కమిషన్ సభ్యులు వెంట డీఎస్ఓ లీలారాణి, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ ఐజాక్, బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, ఫుడ్ సేఫ్టీ అధికారి నీరజ, ఐ సి డి ఎస్ పిడి హేనాసుజన్, సమన్వయ అధికారి సైమన్ బాబు ఉన్నారు.

జెసితో సమావేశమైన కాంతారావు

స్వాగతం పలికిన జెసి

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావుకు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ఘన స్వాగతం పలికారు. జిల్లా పర్యటన నిమిత్తం గురువారం నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకున్న కమిషన్ సభ్యులు కాంతారావును జా యింట్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు జిల్లాలో పిడిఎస్ షాప్స్, ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన పథకం అమలు, అంగన్‌వాడీ కేంద్రాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల పనితీరుపై ఇరువురూ చర్చించారు.

చింతారెడ్డిపాళెం అండర్ పాస్‌కు
రూ.115 కోట్లు మంజూరు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు నగరంలోని చింతారెడ్డిపాళెం అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి జాతీయ రహదారుల శాఖ అమోదం తెలిపింది. సిపిఎం, స్థానిక ప్రజలు, వివిధ రాజకీయపార్టీలు, పోరాటం, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి పి. నారాయణ, స్థానిక ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కృషి ఫలితంగా జాతీయ రహదారుల అథారిటీ ఆఫ్ ఇండియా ఆమోద ముద్రవేసింది. జాతీయ రహదారి -16 కింద 6 లైన్లు వియుపి చింతారెడ్డిపాళెం జంక్షన్ నుంచి కిలో మీటర్ 1374,945 సర్వీసు రోడ్డు కిలో మీటర్ 1375 -వరకు ఇపిసి కింద రూ.115.27 కోట్లకు ఆమోదం తెలిపారు. ఇప్పటికే రెండు సార్లు ఈ నిర్ణయం ప్రకటించినా పనులు ప్రారంభం కాకపోవడంతో ఉద్యమ కారులు, స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పనులు ప్రారంభమయ్యే వరకు చూడాలనే భావనతో ఉన్నారు. నేషనల్ హైవే అధికారులు వెంటనే పనులు ప్రారంభించాలని కోరుతున్నారు.



भारतीय राष्ट्रीय राजमार्ग प्राधिकरण
National Highways Authority of India
(Ministry of Road Transport and Highways, Government of India)
दिनांक: 11.11.2025
विषय: कार्य-समिति की 690वीं बैठक के कार्यवृत्त।

690.03	4-lane access-controlled highway from Chillakuru cross road to Turpukanupur Part 1 of Package-II on NH-516W incl. 6-lane flyover and approaches on NH-16 (1.050 Km) & 6-lane access controlled from Turpukanupur - Port South Gate Part 2 of Package-II on NH-516W in Andhra Pradesh on HAM - COS for Rs. 98.07 Cr excl. GST & incl Tender Discount of 20.55% (i.e. 14.28% of BPC)	
Decision	EC approved the proposal.	
690.16	6-lane VUP near Chintareddypalem Junction at Km.1374.945 along with Service Road (Km.1374.4 - Km1375.9) of NH-16 Nellore Bypass in Andhra Pradesh – Approval to take up the project on EPC mode at Rs.115.27 Cr TPC incl. LA & to delegate power to RO to do the tendering process at their own level	
Decision	EC approved the proposal.	

నేషనల్ హైవే అథారిటీ విడుదల చేసిన జిఒ

దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద సొంత ఇల్లు లేని పేదలందరూ ఇల్లు నిర్మించుకునేందుకు నవంబర్ 30వ తేదీలోపు స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాధవరావు గురువారం తెలిపారు. గుడ్లూరు ఎంపిడిఓ కార్యాలయానికి చేరుకొని ఎంపిడిఓ వై వెంకటేశ్వరరావు గృహ నిర్మాణ శాఖ అధికారులతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం గురించి చర్చించారు. దరఖాస్తు చేసుకోగానే సంబంధిత అధికారులు పరిశీలించి అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఇల్లు మంజూరు చేస్తారని ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు తెలిపారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-కందుకూరు :58 వ గ్రంథాలయం వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయంలో ఈ నెల 14 వ తేదీ నుంచి 20 తేదీ వరకు గ్రంథాలయం వారోత్సవాలు జరుపబడునని గ్రంధపాలకురాలు పి నాగరజని తెలిపారు. నేడు ప్రారంభం వేడుకలు, బాలల దినోత్సవం వంటి కార్యక్రమాలు జరుగుతాయని ఆమె తెలిపారు.

సబ్ కలెక్టర్ దంపతులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీ వివాహం గురువారం నల్గొండలో జరిగింది. హిమ వంశీ , సంధ్య వివాహ కార్యక్రమం నల్గొండ లోని జిఎం ఫంక్షన్ హాల్‌లో జరగగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యుడు తూమాటి మాధవరావు పాల్గొని నూతన వధూవరులు ఆశీర్వదించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కందుకూరు : వాసవి క్లబ్స్ రీజన్ -2026 సంవత్సరం రీజన్ ఛైరమన్‌గా ఎన్నికైన చీదెళ్ళ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో గురువారం నూతన కార్యవర్గాన్ని నియమించారు. వాసవి క్లబ్ లెజెండ్స్ అధ్యక్షులుగా చీదెళ్ల కష్ణ ,సెక్రటరీగా నల్లమల్లి ప్రసాదు, ట్రెజరర్ గా ముక్కాల మయూరి నాథ్ ,వైస్ ప్రెసిడెంట్‌గా నాగరాజు ,వాసవి వనిత క్లబ్ అధ్యక్షులుగా ఇడుపులపాటి పద్మజ, సెక్రటరీగా పేరూరి లలిత కుమారి, ట్రెజరర్ గా తట్టవర్తి బీబీ జానమ్మ ,వైస్ ప్రెసిడెంట్ ముక్కాల సుధామణిని రీజన్ చైర్మన్ చీదెళ్ళ వేణుగోపాలరావు నియమించారు. డిస్టిక్ ఆఫీసర్ చీదెళ్ల సోమశేఖర్ ,2025 రీజన్ చైర్మన్ కోట వెంకటేశ్వర్లు 2026 వ సంవత్సరం నూతనంగా ఎన్నుకోబడిన రీజన్ సెక్రెటరీ గుర్రం చిన్న అల్లూరయ్య , జోన్ చైర్మన్ నటరాజకుమారి 2025 వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ నారాయణ సుకన్య పాల్గొన్నారు.

చక్కెర వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

మధుమేహం (చక్కెర, వ్యాధి) నివారణకు ముందస్తు గుర్తింపు, జీవన శైలిలో మార్పులు ఎంతో కీలకమని మెడికవర్ వైద్యశాల డాక్టర్లు స్పష్టం చేశారు. గురువారం మెడికవర్ వైద్యశాలలో నవంబరు 14న ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరిం చుకోని డాక్టరు రవేంద్ర రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ పెంచల్ ప్రసాద్,డాక్టర్ సుదర్శన్ రెడ్డి సంయుక్తంగా ముందస్తు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ప్రజలల్లో చక్కెర వ్యాధిపై అవగాహన పెంచి ముందస్తు గుర్తింపుతో నివారణకు మానవుని జీవన శైలిలో ఎటువంటి మార్పులు చేసుకోవాలో వివరించి చైతన్య పరిచేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి ఏడాది నవంబర్ 14న జరుపుకునే ప్రపంచ మధుమేహ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తుం దన్నారు. మెడికవర్ మెడికల్ సూపరింటిండెంట్ డాక్టరు అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నవైద్యులు

ప్రజలకు ధన్యవాదాలు : వైసిపి

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం నిర్వహించిన నిరసన ర్యాలీని విజయవంతం చేసిన జిల్లా ప్రజలకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం స్థానిక డైకాస్ రోడ్ లోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను ఉపసంహరించుకోవాలన్నారు.

సుందరయ్య కాలనీ జంక్షన్‌లో అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గం సుందరయ్య కాలనీ జాతీయ రహదారి జంక్షన్‌లో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించి ఆ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని 23,24 డివిజన్ సిపిఎం శాఖలు డిమాండ్ చేశాయి. గురువారం ఈ రెండు డివిజన్ల సిపిఎం శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ధర్నా కార్యక్రమం చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ రహదారి నుంచి సుందరయ్య కాలనీ కి వెళ్లే ప్రాంతంలో బాక్స్ టైప్ బ్రిడ్జి లేని కారణంగా తరచూ ప్రమాదాలు చోటు చేసుకున్నాయన్నారు.ఈ ప్రమాదాల కారణంగా అనేక మంది మృతిచెందారన్నారు. ఈ రెండు డివిజన్లో పరిధిలోని పడారుపల్లి, సుందరయ్య కాలనీ, ఆర్ డి టి కాలనీ, హౌసింగ్ బోర్డ్, కల్లూరుపల్లి, ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో దాదాపు 5వేల కుటుంబాల వారు నివాసం ఉంటా రన్నారు. వీళ్లంతా ప్రతినిత్యం రోజువారి పనులు నిమిత్తం జాతీయ రహదారిని దాటి నగరానికి నగరంలోకి వెళ్తారన్నారు.ఈ నేపథ్యంలో అక్కడ అండర్‌పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలన్నారు. సిపిఎం నాయకులు కె. పెంచల నరసయ్య, కె. సతీష్, ఒంగోలు సుధీర్, ఎస్‌కె షాహినా బేగం, కందే కోటేశ్వరరావు, సురేష్, వీర్ల శ్రీనివాసులు, చైతన్య, చంద్రమౌళి, బాపనయ్య, మదన్, వెంకట సుబ్బయ్య, మురళి, సుబ్బారావు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

అవినీతిలో ఘనుడు 'బుర్రా': టిడిపి

మీడియా సమావేశంలో టిడిపి నేతలు ఫైర్

ప్రజాశక్తి-కందుకూరు :కనిగిరి నియోజకవర్గంలో అవినీతిలో నిండా మునిగి తేలిన వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని టిడిపి నాయకులు హెచ్చరించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం వారు మీడియా సమావేశం నిర్వహించారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు మాట్లాడుతూ బుర్రా మధుసూదన్ అవినీతి గురించి కనిగిరి ప్రజలు ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుం టున్నారని ఎద్దేవా చేశారు. ఇంకా కందుకూరు పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ మాట్లాడారు. కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసిం హం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ సలాం, ముచ్చు శ్రీనివాసరావు, చిత్తారి మల్లికార్జున, పులి నాగరాజు, షేక్ రూబీ,శ్యామ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

'కొలకలూరి'కి అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ పురస్కార గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు మహాకవి గురజాడ అప్పారావు వర్ధంతిని పురస్కరించుకొని గురజాడ విశిష్ట పురస్కారాన్ని అందించాలని సంకల్పించిన గురజాడ సాంస్కృతిక సమైక్య కు కందుకూరు జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ నిర్వాహకులు అభినందనలు తెలిపారు. కొలకలూరి ఇనాక్ సాహితీ రంగంలో తనదైన ముద్ర వేశారన్నారు. తెలిపినవారిలో సాహిత్య సాంస్కృతి సంస్థ అధ్యక్షులు ఎం కిషోర్, కార్యదర్శి చనమాల.కోటేశ్వరరావు, సలహాదారులు గేరా.చిరంజీవి, గాండ్ల.హరి ప్రసాదు, శ్రీరామ. చినమాల కొండయ్య తెలిపారు.

మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం దార్ల శేషమ్మ అధ్యక్షతన గురువారం జరిగింది. సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె సల్మా, జి రమేష్ మాట్లాడుతూ ఈనెల 15 ,16 తేదీల్లో ఒంగోలు నగరంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ జరుగుతుందన్నారు. 15వ తేదీ జరిగే ప్రదర్శన, బహిరంగ సభలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొనాలని జయప్రదం చేయాలని పిలు పునిచ్చారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండమ్మ ,రమణమ్మ, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్‌ఏ గౌస్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

మట్లాడుతున్న సిఐటియు నేతలు

D.D.R. B.Ed., College
4th Lane, Haranadhapuram, Nellore
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Bangalore)
Ph: 99669 74666

B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS

Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2025-26 Last Date for Receipt of Filled Applications and Allotments is 17-11-2025 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET-2025 and APSCHE GUNTUR.

Secretary / Correspondent **Principal**

VELANKANNI COLLEGE OF EDUCATION
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Delhi)
Khandrika Village, Venkatachalam (M), Nellore Dt.
Ph: 9052136318, 8328351682.

B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS

Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2025-26 Last Date for Receipt of Filled Applications and Allotments is 17-11-2025 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET-2025 and APSCHE GUNTUR.

Secretary / Correspondent **Principal**

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి.నెం. ABC - CS/006/2015

H. O.: ABCCS Endowments Commissionerate Complex, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650300, 2413524 Branch Office ABCCS, Sri Ayaluri Venkaiah Pantulu Choultry Shop No. 8 & 9 Sri Rangaraja Puram, Stonehousepet, Nellore-524002. Ph: 0861-2302345.

పబ్లిక్ నోటీసు

ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖాపై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిష్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్జ్ మెంటు ద్వారా మా బ్యాంకుకు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాము.

Sl.	Applicant Name & Present	Description of the Mortgaged Property
1.	YAGNAVAJHALA VENKATA SATYANARAYANA S/o SEETHA RAMAIAH RAJIV NAGAR, ARATI THOTA OLD TOWN, KAVALI - 524201 7799453734/8374634298	The property which is an extent of 240 sq. Yards/or 30 ankanam of house site along with RCC roofed ground floor residential building therein, in RS No. 1165-1, Housing ID No. 09233810 BLC 1362114, PMAY ID No. 28802990008770015 (APSHCL), Kasavarajuvari Street, Rajivnagar, Aratithota, old town, 09th Ward, Kavali - 524201, SPS Nellore Values Rs. 60 lakhs

Nellore
Dt.13/11/2025

Branch Manager
K.Srinivasa Rao
9281029469/9393709990

GOWTHAMABUDDHA COLLEGE OF EDUCATION
Karedu, Ulavapadu (Md), SPSR Nellore (Dt) - 523292
(Affiliated to A.K.University Ongole & Recognised by NCTE Delhi)
Ph : : 8499962024, gowthamabuddhaded 2016@gmail.com, gowthamabuddhaded.org

B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS

Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2025-26 Last Date for Receipt of Filled Applications and Allotments is 17-11-2025 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET-2025 and APSCHE GUNTUR.

Secretary / Correspondent **Principal**

KRISHNARJUNA B.Ed., COLLEGE
Rallachellika, Sangam, Sangam (M), Nellore-524308
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Delhi)
Ph : 79934 99360

B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS

Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2025-26 Last Date for Receipt of Filled Applications and Allotments is 17-11-2025 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET-2025 and APSCHE GUNTUR.

Secretary / Correspondent **Principal**

Dr. C.R.R. COLLEGE of Education
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Bangalore)
Sydapuram (M), SPSR Nellore District.
Ph.No.94403 67974, 94901 42879

B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS

Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2025-26 Last Date for Receipt of Filled Applications and Allotments is 17-11-2025 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET-2025 and APSCHE GUNTUR.

Secretary / Correspondent **Principal**

GUTHIKONDA SREERAMULU COLLEGE OF EDUCATION
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Bangalore)
Ramachandrapuram, Buchireddypalem (M), Nellore.

B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS

Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2025-26 Last Date for Receipt of Filled Applications and Allotments is 17-11-2025 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET-2025 and APSCHE GUNTUR.

Secretary / Correspondent **Principal**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై దుష్ప్రచారం

- ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి తీవ్ర విమర్శ

ప్రజాశక్తి-కావలి : ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై వైసిపి దుష్ప్రచారం చేస్తుందని కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం కావలి ఎంఎల్ఎ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైసిపిపై ఆయన తీవ్రవిమర్శలు గుప్పించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై వైసిపి దుష్ప్రచారం చేస్తూ రాక్షసానందం పొందుతోందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం మంజూరు చేసిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. పబ్లిక్, ప్రయివేట్ భాగస్వామ్యంతో ఈ మెడికల్ కాలేజీలు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. పిపిపి విధానంతో నిర్మాణం చేపడితే, రెండేళ్లలో మెడికల్ కాలేజీలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. వైసిపి మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, నాయకులు కావలిలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న మెడికల్ కాలేజీలపై అసత్య ప్రచారాలు చేయడానికి పూనుకున్నారని దుయ్యబట్టారు. ఎయిర్‌పోర్టులు, షిప్పింగ్ హార్బర్లు ఇలా మరెన్నో పిపిపి విధానంలోనే నిర్మాణమై సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్నాయని గుర్తు చేశారు. అలాగే మెడికల్ కాలేజీలు కూడా పబ్లిక్ ప్రయివేట్ భాగస్వామ్యంతో చేపట్టి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ 17 కాలేజీలు నిర్మాణం అయితే 1700 మెడికల్ సీట్లు వస్తాయన్నారు. ఈ 17 కాలేజీల నిర్మాణానికి రూ.8775 కోట్లు అవసరమవుతాయని, అయితే కేంద్రం మనకు ఇచ్చేది రూ.1500 కోట్లు మాత్రమేనని వివరించారు. మిగిలిన మొత్తం ఏపీ ప్రభుత్వమే భరించాల్సి వస్తుందని, అలా చేస్తే అభివృద్ధి సంక్షేమం నెమ్మదిస్తుందని, అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. వైసిపి నాయకులు చేసే దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. పనిలో పనిగా మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పై సెటైర్లు వేశారు. తన ఉనికి పోతుందనే భయంతోనే రామిరెడ్డి కలుగులో నుంచి ఎలుకలా బయటకు వచ్చి మెడికల్ కాలేజీలపై డ్రామాలు వాడుతున్నారని ఎద్దేవా చేశారు. 10 సంవత్సరాలు ఎంఎల్ఎగా ఆయన ఎలా పనిచేశారో అర్థం కావడం లేదన్నారు. దోచుకున్నదంతా పోతుందనే భయంతో డిప్రెషన్‌లోకి వెళ్లినట్లున్నాడని చమత్కరించారు. ఆరోగ్యం బాగోలేకుంటే వైజాగ్ పోవాలని, మనసుకి ప్రశాంతత కావాలంటే కేరళకి పోవాలని సలహా ఇచ్చారు. కావలిని కాపాడటానికి తానున్నానంటూ ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి భరోసా ఇచ్చారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని జికె రెస్టారెంట్స్‌లో మండల టిడిపి సమావేశం ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ జన్నర్ నాయుడు అధ్యక్షతన జరిగింది. ముందుగా టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దేవరా గంగాధర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, శేషం హజరత్ బాబుయాదవ్, క్లస్టర్ స్థాయి, యూనిట్ ఇన్‌చార్జులు, గ్రామస్థాయి, బూత్‌స్థాయిలో ఎంపికైన సభ్యుల ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో భీమవరం, బూదవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌లు చిన్నారెడ్డి, సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు గాలిబోయిన లక్ష్మీనరసయ్య, కోనంకి శ్రీనివాసులు నాయుడు, బిజివేముల సురేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ శాఖమూరి నారాయణ, శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జుల ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల కేంద్రంలోని శ్రీ కామాక్షి కళ్యాణ మండప ప్రాంగణంలో టిడిపి మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ స్థాయి కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఆదేశానుసారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక నాయకులు మండల కన్వీనర్ అబ్బూరి రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో టిడిపి జెండాను ఆవిష్కరించి, నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. తర్వాత జరిగిన సభలో టిడిపి కార్యకర్తల ఆమోదంతో, పార్టీ అధిష్టానం ఖరారు చేసిన నూతన కమిటీ బాధ్యులందరూ, పార్టీ ఆశయాలు, క్రమశిక్షణ, పవిత్ర లక్ష్యాలు, ప్రజాసేవ భావం, నిస్వార్థ సేవ తత్వం పాటిస్తూ, పార్టీ ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. తమను గుర్తించి బాధ్యతలపై చెప్పిన సిఎం చంద్రబాబుకు అదేవిధంగా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు, మంత్రి ఆనంకి కరతాల ధ్వనులతో హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కంచర్ల శ్రీహరి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ఖాదర్ భాషా, కార్యనిర్వాహక కార్యదర్శి రహమత్ నవాజ్, కోశాధికారి అల్లంపాటి మాధవరెడ్డి, కార్యదర్శి ప్రసాద్, పిఎసి చైర్మన్ నరసింహారెడ్డి, కస్టర్ ఇన్‌ఛార్జ్ హజరత్తయ్య, పైడి శ్రీనివాస నాయుడు, ఏఎస్పేట సర్పంచ్ భర్త జిలాని, అలాగే చౌట భీమవరం నాయకులు అనిల్, పెద్దఅబ్బీపురం నాయకులు ముత్తవరపు యమున, అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డి.వి.నాగేశ్వరరావుకు సన్మానం

ప్రజాశక్తి-కావలి : కావలి పురపాలక సంఘంలో శానిటరీ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మున్సిపల్ కమిషనరుగా పదోన్నతి పొంది పుత్తూరు పురపాలక సంఘంకు వెళుతున్న డి.వి. నాగేశ్వర రావుకు కావలి మున్సిపల్ కమిషనరు జి.శ్రావణ్ కుమార్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనరు ప్రసంగిస్తూ శానిటరీ ఇన్స్పెక్టర్‌గా వారు కావలి పురపాలక సంఘంలో చేసిన సేవలను కొనియాడారు. అతేకాక, వారు మునిసిపల్ కమిషనరుగా కూడా చక్కగా పనిచేసి అందరి మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు - పి.సాయి రాం, పట్టణ ప్రణాళికాధికారి - ఏ.వివేకానంద కుమార్, మేనేజరు - ఫణి కుమార్, జూనియర్ అకౌంట్స్ అధికారి - సిచ్. సుప్రజ, అసిస్టెంట్ ఇంజనీర్లు - టి.వినోద్ కుమార్, డి.షైనీ, రెవెన్యూ అధికారి పి.ఎం.డి.అలీం, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఉదయగిరి జిల్లాతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-ఉదయగిరి

నెల్లూరు జిల్లాలో ఉదయగిరి నియోజకవర్గం ఉండి అనేక రకాలుగా వివక్షకు గురవుతున్నామని విడిపోవడమే వేకైక మార్గమని అప్పుడే అభివృద్ధి సాధ్యమని ఉదయగిరి జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా ఉద్యమ నేతలు చేపట్టిన భారీ ర్యాలీ రంగనాయకుల దేవాలయం నుండి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు రాజకీయాలకు అధికంగా నాయకులు మేధావులు నియోజకవర్గ మండలాల ప్రజలు విద్యార్థులు పాల్గొని రెవెన్యూ డివిజన్ ఉదయగిరికి ఏకైక అభివృద్ధి మార్గమని నినాదాలు హోరెత్తించారు. అనంతరం భారీ బహిరంగ సభలో డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ ఉద్యమం ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని ప్రతి కార్యకర్త నాయకులు పాలకవర్గం ప్రతిపక్ష వర్గం గుర్తించాలన్నారు. మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను అనాగరిక వివక్షత గురవుతున్న ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధిని ప్రభుత్వానికి స్థానిక నాయకులతో తెలియపరచి జిల్లాను రెవెన్యూ డివిజన్‌ను సాధించు కోవడం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచుకోవడమే ఈ ఉద్యమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ ఉద్యమాన్ని ఒక క్రమశిక్షణతో ముందుకు తీసుకెళుతున్నామని గత ఐదేళ్ల నుండి ఇప్పటికీ మనకు రాజధాని లేదని నూతన ప్రభుత్వం వచ్చాక జిల్లాలు పెంచే క్రమంలో ఉదయగిరి

మాట్లాడుతున్న జిల్లా సాధన కమిటీ నాయకులు

జిల్లా చేసుకుంటే విద్య, వైద్యం రోడ్డు సౌకర్యాలు సులభమై వలసలు నిరుద్యోగం ఆగుతాయని దృఢ సంకల్పంతో ఉదయగిరి జిల్లా కావాలని అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఐదు కోట్ల మందికి 26 జిల్లాలు ఎలా సరిపోతాయన్నారు. తెలంగాణలో జనాభా సంఖ్య మూడున్నర కోటి మంది ఉండగా 36 జిల్లాలు వచ్చాయన్నారు. ఎక్కడైనా అభివృద్ధి చెందాలంటే చిన్నచిన్న జిల్లాతోనే అభివృద్ధి మరింత జరుగుతుందన్నారు. జిల్లాలో ఉండి మనం అనేక శతాబ్దాలుగా వివక్షత గురవుతున్నామని సెంటర్ గవర్నమెంట్ ఫండ్స్ వచ్చిన అభివృద్ధి పేరుతో జిల్లాకే ఫలితం పరిమితం చేసుకుంటున్నారన్నారు. ఇటీవల కాలంలో పార్లమెంటులో నిర్మల సీతారాం బడ్జెట్ కేటాయింపులో వెనుకబడిన 7 జిల్లాలకు ఒంగోలును కలిపి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిందని అందులో నెల్లూరు జిల్లా ఇవ్వలేదన్నారు. ఒంగోలులో రైల్వే స్టేషన్ ఇటీవలనే సిఎం జిల్లా చేస్తున్నట్లు ప్రకటన ఇచ్చారన్నారు. అక్కడ మనలాగా ఉద్యమాలు ఉధృతం చేయలేదని నాయకుల్లో వచ్చిన చైతన్యంతో ముఖ్యమంత్రిని నిలదీయడంతో వెంటనే జిల్లాను ప్రకటన చేయడం జరిగిందన్నారు. జిల్లా విషయంలో అనేక రచబండ కార్యక్రమాలు గ్రామగ్రామాన పెట్టి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు జిల్లాలను కావాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా గ్రామాలకు వచ్చిన నాయకులను అడిగి జిల్లాను సాధించుకోవాలని కోరిన ఎవరు ప్రయత్నం చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ తమతమ వాణిని నాయకులు దృష్టికి తీసుకువెళ్లి రెవెన్యూ డివిజన్ చేయాలని నినాదంతో నాయకులను నిలదీయాలన్నారు. ఈ సదస్సు విజయవంతం అయ్యేందుకు పాల్గొన్న ప్రతి ఒక్కరు ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయాన్ని నియోజకవర్గ శాసనసభ్యులు దృష్టికి తీసుకు వెళ్లేంతవరకు నాయకులు తమ బాధ్యతను పాటించాలని కోరారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ ఉదయగిరి వెనుకబాటు తత్వం అభివృద్ధి గల కారణాలు వలసలు నివారణ రెవెన్యూ డివిజన్ కోసం చైతన్యవంతులై కదలి రావాలని అనేక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ మాశిలామణి, జిల్లా ప్రధాన కార్యదర్శి దస్తగిరి అహ్మద్, ఖాజా రామ్మూర్తి, అన్ని రాజకీయ పార్టీ నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మేధావులు, వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆందోళన నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ఘాట్‌రోడ్ నిర్మాణ పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రమాదాలు పొంచి ఉన్న ఉదయగిరి బండగానపల్లి ఘాట్ రోడ్ నిర్మాణం కుర్రపల్లి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గురువారం సిపిఎం రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య ఆర్ అండ్ బి కార్యాలయం ఎదుట గ్రామస్తులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండకింద గ్రామాల ప్రజల తలరాతలు మారడం లేదని విద్య, వైద్యం, నిత్యావసరాలకు ప్రాణాలు అరచేతులో పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన దుస్థితి మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తపేట వద్దనే వాహనదారులు ప్రయాణించేసి గ్రామాలతో మంచం పడుతున్నారని అటవీశాఖ ఇప్పటికే వారికి కావాల్సిన భూమిని తీసుకున్నారని ఆయన రోడ్డు మార్గం వేయడంలో జాప్యం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ముఖ్యంగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్ స్పందించి కొండ కింద గ్రామాల ప్రజలు ప్రధాన రహదారి అయిన ఘాట్ రోడ్ నిర్మాణ పనులు చేపట్టి గ్రామాల ప్రజల విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించి వారికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

పనిచేసే వారికి టిడిపిలో గుర్తింపు..

- పార్టీ పరిశీలకులు జాఫర్ షరీఫ్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

టిడిపి జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పనిచేసిన కార్యకర్తలకు టిడిపి ప్రభుత్వం గుర్తించి తప్పకుండా పదవులేస్తుందని పార్టీ పరిశీలకు జాఫర్‌షరీఫ్ అన్నారు. గురువారం ఆత్మకూరు మున్సిపాలిటీలోని త్రికోటేశ్వర కళ్యాణమండపంలో టిడిపి కమిటీల ప్రమాణస్వీకారంను వేడుకగా నిర్వహించారు. ముందుగా టిడిపి జెండాను ఆవిష్కరించి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ పరిశీలకులు జాఫర్‌షరీఫ్ మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గానికి పట్టణానికి చాలా మంచి రోజులు వచ్చాయని, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈ ప్రాంత ఎంఎల్ఎగా గెలవడం మంత్రి కావడం ఈ ప్రాంత ప్రజలకు శుభదినమన్నారు. మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ప్రతి పనిని సూక్ష్మంగా ఆలోచించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని గతంలో 100 కోట్లతో బాంబే రోడ్డును వేయించాడని, అంతేకాకుండా పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన కృషికి సహకారం అందించేందుకు మంచి వ్యక్తులను ముందుకు తీసుకొచ్చారన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పడిన టిడిపి నూతనంగా ఎన్నుకోబడిన క్లస్టర్లు, యూనిట్ ఇన్‌ఛార్జులు బూత్ ఇన్‌ఛార్జులతో ప్రమాణ స్వీకారం చేయించారు. టిడిపి ఆశయాలకు పవిత్ర లక్ష్యాలకు కట్టుబడి ఉంటూ క్రమశిక్షణతో ప్రజాసేవ భావంతో నిస్వార్ధంగా పార్టీ ఉజ్వల భవిష్యత్తు కోసం తమ కర్తవ్యాన్ని విధులను బాధ్యతగా వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఆత్మకూరు టిడిపి పట్టణ అధ్యక్షులు చంద్రారెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డిని నూతనంగా ఎన్నుకోబడిన సందర్భంగా పలువురు శాలువాలతో సత్కరించారు. తమను గుర్తించి బాధ్యత అప్పగించిన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తమ అభిమాన నాయకుడు మంత్రి ఆనం రామనారాయణ ఈ సందర్భంగా ఎంపికైన నేతలు తమ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర మహిళా నాయకురాలు పులిమి శైలజా రెడ్డి, కేత విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్ సర్దార్, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, ప్రధాన కార్యదర్శి తోడేటి వెంకటయ్య, సిండికేట్ ఫార్మర్ సొసైటీ అధ్యక్షులు పరిటాల సత్యనారాయణ, కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, శివకోటారెడ్డి, మహబూబ్ బాషా, గౌస్ బాషా, మాదాల శ్రీనివాసులు నాయుడు, గంధళ్ల వేణు, నూతనంగా ఎన్నుకోబడిన క్లస్టర్ ఇన్‌ఛార్జ్, యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న రూరల్ సభ్యులు

ఆత్మకూరు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలోని త్రికోటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఆత్మకూరు మండల రూరల్ పార్టీ అధ్యక్షులు సుంకర. పెంచల చౌదరి, పార్టీ సీనియర్ నాయకులు కేత.విజయభాస్కర్ రెడ్డి, మండల ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులతో పాటు మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నేతలు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. కార్యక్రమంలో నూతనంగా ఎంపిక కాపాడిన కార్యవర్గ సభ్యులను ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

ఎటిఎస్ సెంటర్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

నిరసన ధర్నా నిర్వహిస్తున్న ఆటోకార్మికులు

ఎటిఎస్ సెంటర్‌ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వి శివప్రసాద్ అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వద్ద నుండి ఆర్‌డిఓ కార్యాలయం వరకు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జివి శివప్రసాద్ మాట్లాడుతూ ఆటో కార్మికులు ఎటిఎస్ సెంటర్‌ను రద్దు చేయాలని ఎటిఎస్ ప్రయివేటైజేషన్ చేయకుండా ప్రభుత్వ రంగంలో ఉండాలనే గురువారం ఈ ధర్నా కార్యక్రమం చేసినట్లు తెలిపారు. ఇటీవల పెద్ద ఎత్తున జిల్లాలో ఉన్న ఆటో కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారని కలెక్టర్‌కు కూడా అర్జీ సమర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమం చేపట్టి దాదాపు 20రోజులు కావస్తున్న ఎటిఎస్ సెంటర్‌ను రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందే తప్ప.. ఇప్పటివరకు ఈ రద్దు చేయకపోవడం దుర్మార్గమన్నారు. చదువుకున్న యువకులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఆటో నడుపుకొని కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. పేదలైన ఆటో కార్మికులపై ఎటిఎస్ పేరుతో ఇంత ఆర్థికభారం మోపడం సిఐటియుగా తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఆటోకార్మికులకు అనుకూలంగా ఒకస్టాండ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కొండమూరి హజరత్తయ్య, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, కార్యదర్శి మహేష్, జిల్లా ఆటోకార్మికసంఘం జిల్లా కార్యదర్శి ఎం.రాజా, సిఐటియు నాయకులు కొప్పోలు డేవిడ్ రాజు, మొలబంటి నాగేంద్ర, కార్మికుల పాల్గొన్నారు.

మనీస్కాం బాధితులకు న్యాయం చేయాలి

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి : కావలి ముసునూరు అనంతార్ధ మనీస్కాం బాధితులకు న్యాయం చేయాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వేదిక డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా మనీస్కామ్ బాధితులను కావలి పట్టణంలో వివిధ ప్రాంతాలలో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు కలిసి విచారించారు. కేసు పూర్వాపరాలు కానీ, మనీ రికవరీ గురించి కానీ తమకు ఏమీ తెలియదని వేదిక సభ్యులకు బాధితులు తెలిపారు. తాము ఇచ్చిన కేసులు కనీసం నమోదు చేశారో.. చెయ్యలేదో.. కూడా తమకు తెలియదని బాధితులు వేదికసభ్యులకు తెలిపారు. ఇంతవరకు బాధితులకు ఎటువంటి న్యాయం అందలేదని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. స్కామ్ జరిగి సుమారు సంవత్సరం దాటుతున్న బాధితులకు ఎటువంటి న్యాయం అందకపోవడంపై వేదిక తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మనీ స్కామ్ దోషులను శిక్షిస్తామని, వారి నుండి డబ్బులు కక్కిస్తామని, భాదితులకు అందజేస్తామని హామీఇచ్చిన అధికారులు నిమ్మకు నీరేతత్తినట్లు ఉన్నారన్నారు. పేదలు పిల్లల చదువుల కోసమో, పెళ్లిళ్ల కోసమో లక్షలు అప్పులు చేసి మరీ ఈ స్కామ్‌లో ఇరుక్కున్నారన్నారు. ఆ రోజు తెచ్చిన అప్పులుకు నేడు వడ్డీలు చెల్లించలేక భాదితులు తీవ్ర ఒత్తిడులకు గురౌతున్నారు. వేల కుటుంబాలు దీనస్థితికి చేరుకున్నాయని వేదిక సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక అనేక కుటుంబాల తగాదాలు పడి విడిపోయిన దుస్థితి కూడా ఉందన్నారు. మనీస్కాంలో నష్టపోయిన పేదలకు ఇప్పటికీ నయాపైసా కూడా అందలేదు కానీ బడాబాబులకు, అధికారులకు మాత్రం దోషుల ముక్కు పిండి వసూలు చేసుకున్నారని వేదిక సభ్యులు ఆరోపించారు. అందులో అసలు డబ్బులే కట్టని వాళ్లు లబ్ధిపొందడం చాలా అన్యాయమన్నారు. మనీ స్కాంలో నష్టపోయిన భాదితులు కలిసి రావాలని వేదిక సభ్యులు పిలుపునిచ్చారు. భాదితులను కలిసిన వారిలో కరవది భాస్కర్, పసుపులేటి పెంచలయ్య, ఎల్.లక్ష్మీ రెడ్డి, దమ్ము దర్గాబాబు, వై. కృష్ణ మోహన్, మండ్ల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : వివిధ వ్యాధులపై చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కావలి నియోజకవర్గంలోని 717మందికి ఇప్పటి వరకు రూ.6,3097,646 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చామని కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి తెలియజేశారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో 21మంది లబ్ధిదారులకు రూ.13.48 805 చెక్కులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో కావలి ప్రథమన్నారు. వైద్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మొత్తం 1075 అప్లికేషన్లు వచ్చాయని, వాటిలో ఇప్పటి వరకు 717 మందికి ఇచ్చామన్నారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే అందజేస్తామని తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆత్మకూరు ఎస్ఐ జిలాని పేర్కొ న్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలో తనకి చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు మోటార్ వెహికల్ చట్టాలను అనుకూలంగా వాహనాలు నడుపుకోవాలని వాటికి అతిక్రమిస్తే జరిమానాలు కేసులు కూడా నమోదు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఆత్మకూరు ఎస్ఐ జిలాని.. ఇటీవల జిల్లా కేంద్రంతోపాటు పలు ప్రాంతాలలో వాహన ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా వాహనదారులకు ప్రమాదాలపై ముందస్తుగా అవగాహన కల్పిస్తూ వారిని చైతన్యపరిచే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో ఎస్ఐ జిలాని తమ సిబ్బందితో వాహనదారులకు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలని హెల్మెట్ ధరించాలని వాహన పరిస్థితిని కూడా తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించుకోవాలని లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులకు సూచించారు.

ప్రజా సంక్షేమానికి కృషి..

ప్రజాశక్తి-జలదంకి

ప్రజా సంక్షేమంతో పాటు టిడిపి అభివృద్ధికి ఎనలేని కృషి సలుపుతామని చోడవరం గ్రామానికి చెందిన ఆ పార్టీ జలదంకి మండల ప్రధాన కార్యదర్శి జాజుల శివరామయ్య, ఆ గ్రామ పార్టీ అధ్యక్షులు మందపల్లి మదన్ పేర్కొన్నారు. గురువారం వారు ప్రజాశక్తితో మాట్లాడుతూ ఎంఎల్ఎ కాకర్ల సురేష్ తమపై ఉంచిన గురు తర బాధ్యతకు శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు. తమపై ఎంతో నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన ఎంఎల్ఎకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అభిమానులకు అండగా ఉంటామన్నారు. ప్రతి బూత్ స్థాయిలో పసుపు జెండా రెపరెపలాడేలా అంకితభావంతో పనిచేస్తామన్నారు. తామీ పదవులను అలంకారప్రాయంగా కాకుండా తమ బాధ్యతగా పార్టీ ప్రతిష్ట కోసం పని చేస్తామన్నారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేసి తమ పంచాయతీని ఎంఎల్ఎకు కానుకగా ఇస్తామన్నారు.

నాగశిలల ప్రతిష్ట మహోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని నెర్ధనంపాడులో శ్రీదేవి భూదేవి సమేతా శ్రీ వెంకటేశ్వర సహిత శ్రీ భవానీ శంకర స్వామి, భక్తాంజనేయ స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో 15న నాగశిల ప్రతిష్ట జరుపనున్నట్లు ఉభయ కర్తలు, గ్రామస్తులు తెలిపారు. నాగశిల ప్రతిష్టలో భాగంగా గురువారం ఉదయం 7గంటలకు గణపతి ప్రార్థన, ప్రాతః కాలపూజ, ఆలయ శుద్ధి, నూతన విగ్రహాల గ్రామోత్సవం, కలశస్థాపనలు చేశారు. సాయంత్రం 4గంటలకు గణపతి పూజ, స్వస్తి వాచనము, మాతృకా పూజనము, పంచ గవ్య ప్రాసనము, రక్షా బంధనము, ఆచార్యాది ఋత్వికరణము, మృత్సం గ్రహణము, అంకురారోపణము, కలశ ఆవాహణములు, అర్చనలు, అగ్ని ప్రతిష్ట, దీక్షా హోమములు, ఆదివాస హోమములు, జాలాధివాసం, మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. 15న నాశిల ప్రతిష్ట జరుగనున్నట్లు వారు తెలియజేశారు. మూడు రోజులు అన్నదానం ఉంటుందన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No. 523/2024
O.S.No. 38/2024

పేర్నమిట్ట ప్రసాద రావు - పిటిషనర్

Vs

పేర్నమిట్ట శివశంకరరావు
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్

To,
R2. పేర్నమిట్ట వీర రాఘవేంద్ర రావు, S/o లేట్ **చెంచయ్య,** R/o Door No.22-2-3, సాయినగర్, కోవూరు రోడ్డు, కందుకూరు పట్టణం మరియు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
అయ్యా,

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్, నీ మీద పిటిషన్ దాఖలు చేసినందు వలన నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు నోటీసు పంపిననూ జారీ కానందు వలన పై కోర్టు వారు నీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై పిటిషన్‌ను **తే03-12-2025దిన** వాయిదా వేసియున్నారు. పై తేదిన **ఉదయం గం॥ 10.30 నిమిషములకు** నీవు పై కోర్టు వారియెదుట హాజరై నీ సంజాయిషీని స్వయంగా గానీ, లాయర్ ద్వారా గానీ తెలుపుకొన వలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీనందు నీవు హాజరు కానియెడల నీ పరోక్షమందు పై నెంబరు పిటిషన్‌ను తీర్మానించెదరు.

వాయిదా : 03-12-2025

(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ పెన్నా కృష్ణయ్య
పిటిషనర్ తరపు అడ్వకేట్
కందుకూరు-523105,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 38/2024

పేర్నమిట్ట ప్రసాద రావు - వాది

Vs

పేర్నమిట్ట శివశంకరరావు
మరియు వగైరాలు - ప్రతివాదులు

To,
D2. పేర్నమిట్ట వీర రాఘవేంద్ర రావు, S/o లేట్ **చెంచయ్య,** R/o Door No.22-2-3, సాయినగర్, కోవూరు రోడ్డు, కందుకూరు పట్టణం మరియు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
అయ్యా,

పై నెంబరు దావాలో వాది మీ మీద దావా దాఖలు చేసినందు వలన నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు నోటీసు పంపించిననూ జారీ కానందువలన పై కోర్టు వారు నీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై నెంబరు దావా ను **తే03-12-2025దిన** వాయిదా వేసియున్నారు. పై తేదిన **ఉదయం గం॥ 10.30 నిమిషములకు** నీవు పై కోర్టు వారియెదుట హాజరై నీ సంజాయిషీని స్వయంగా గానీ, లాయర్ ద్వారా గానీ తెలుపుకొనవలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీనందు నీవు హాజరు కానియెడల నీ పరోక్షమందు పై నెంబరు దావాను తీర్మానించెదరు.

వాయిదా : 03-12-2025

(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ పెన్నా కృష్ణయ్య
వాది తరపు అడ్వకేట్
కందుకూరు-523105,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ALEXA COLLEGE OF EDUCATION
Saraswathi Nagar, Venkatachalam (M), SPSR Nellore District.
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Bangalore)
Ph: 99590 06820, 88979 18880
Email: alexabedcollege@gmail.com
B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS
Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2025-26 Last Date for Receipt of Filled Applications and Allotments is 17-11-2025 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET-2025 and APSCHE GUNTUR.
Secretary / Correspondent Principal

SANA COLLEGE OF EDUCATION
Beside Eenadu, Chemudugunta, Nellore-524320, Estd: 2002
Recognised by NCTE, New Delhi:: Affiliated to V.S.University, Nellore
Contact: 99498 95610, 95532 66106
B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS
Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2025-26 Last Date for Receipt of Filled Applications and Allotments is 17-11-2025 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET-2025 and APSCHE GUNTUR.
Principal

SIDDHARTHA B.Ed., COLLEGE
B.V.NAGAR, SPSR NELLORE DISTRICT
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Bangalore)
Ph : 8008012125
B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS
Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2025-26 Last Date for Receipt of Filled Applications and Allotments is 17-11-2025 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET-2025 and APSCHE GUNTUR.
Secretary / Correspondent Principal

UNIVERSAL CHRISTIAN B.Ed., College
Indukurpet, SPSR Nellore (Dt) - 524 314
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Delhi)
B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS
Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2025-26 Last Date for Receipt of Filled Applications and Allotments is 17-11-2025 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET-2025 and APSCHE GUNTUR.
Correspondent : M.CAESAR ARNOLD Principal
Cell: 9885988447 7093615775

SRI SAI COLLEGE OF PHYSICAL EDUCATION
Vinjamur, SPSR Nellore (Dt) - 524228
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Delhi)
Ph : : 7989115225, srisaimped2016@gmail.com
B.P.Ed & M.P.Ed ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS
Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.P.Ed., Seats for the Batch 2025-26 Last Date for Receipt of Filled Applications and Allotments is 17-11-2025 Seats Will be filled as per the norms of the Convenor AP APPECET-2025 and APSCHE GUNTUR.
Secretary / Correspondent Principal

వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి: వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఇన్సూరెన్స్ తప్పనిసరి అని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆటో నాలుగు చక్రాల వాహనదారులకు ప్రమాదాలు నివారణ వాహనాల ఇన్సూరెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారులు కుటుంబ జీవన కష్టంగా ఉంటుందని అందుకు తగ్గట్టు యాక్సి డెంట్లు జరిగి నప్పుడు వారిని భరాయించే శక్తి అందరికీ ఉండదని ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించు కోవాల న్నారు. కార్యక్రమంలో ఆటో యజమానులు డ్రైవర్లు పాల్గొన్నారు.

యాజమాన్య కమిటీ చైర్మన్‌కు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి: పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌ను మండల విద్యాశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జిచెర్లోపల్లి పాఠశాలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేసి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ప్రార్థనా సమయానికి పాఠశాల చేరుకుని ప్రార్థనలో పాల్గొని విద్యార్థులకు నీతి సూక్తులు వర్ణిం చారు. ఎస్ఎ-1 పరీక్షలను పరిశీలిస్తూ పరీక్షలు పగడ్బంధీగా జరపాలని తెలిపారు. పరీక్షల అనంతరం వీలైనంత త్వరగా విద్యార్థుల అసెస్మెంట్ బుక్లెట్‌ను కరెక్షన్ చేసి మార్కులు ఆన్లైన్‌లో నమోదు చేయాలన్నారు. పాఠశాల పరిసరాలలో మొక్కలు చెట్లు ఏపుగా పెరగడానికి చెట్ల కింది భాగంలోని రెమ్మలను తొలగిస్తున్న పాఠశాల యాజ మాన్య కమిటీ చైర్మన్ ఎం. నాగేంద్రను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి. రమణయ్య, జె.మాధవరావు, ఉపాధ్యాయినీ నాగశిరీష పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి-రాపూరు: మండలంలోని గోనుపల్లి గ్రామంలో పేకాట నిర్వహిస్తున్నారని సమాచారం అందుకున్న ఎస్ఐ వెంకట రాజేష్ తన సిబ్బందితో కలిసి రైడ్ చేశారు. పేకాట నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను రూ.20,100 నగదు సీజ్ చేశారు. వారి పై కేసు నమోదు చేశారు. ఎవ రైనా సరే మండల పరిధిలో కోడి పందేలు, పేకాట నిర్వహిస్తే అట్టి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

20 టన్నుల యూరియా పంపిణీ

ప్రజాశక్తి కొడవలూరు

మండలంలోని గుండాలమ్మ పాలెం సొసైటీ ద్వారా రైతులకు 20 టన్నుల యూరి యాను గురువారం పంపిణీ చేశారు. సొసైటీ చైర్మన్ వినీల్ రెడ్డి టిడిపి మండల అధ్యక్షుడు నాప వెంకటేశ్వర్లు నాయుడు రైతులకు యూరియా బస్తాలను అంద జేశారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు యూరియా కొరత లేకుండా సమృద్ధిగా రైతులకు అందిస్తామన్నారు.కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారిణి విజయలక్ష్మి, సొసైటీ సిఇఒ కృష్ణ పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో నాసిరకంగా ఎస్‌టిల ఇళ్లు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వైసీపీ ప్రభుత్వం గిరిజనులకు కట్టించిన ఇళ్లు అత్యంత నాసిరకంగా ఉన్నాయని సర్వేపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. మండలంలోని వరిగొండ పంచాయతీ రావూరువారికండ్రిగ ఎస్టీ కాలనీలో శ్రీమహా లక్ష్మమ్మ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో గిరిజనుల కోసం నిర్మించిన ఇళ్లు అత్యంత నాసిరకంగా ఉన్నాయన్నారు. వైసీపీ కట్టిన ఎస్టీల ఇళ్లను పునర్నిర్మించేందుకు గట్టిగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నాసిరకంగా కట్టిన ఇళ్ల పై లబ్ధిదా రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పునర్నిర్మాణం చేపడతామని కాంట్రాక్టర్లు దిగొచ్చారని తెలిపారు. అప్పట్లో రూ.2.30 లక్షల మొత్తాన్ని వైసీపీరూ.1.80 లక్షలకు తగ్గించి అందులోనూ అందినకాడికి భోంచేశారని విమర్శించారు. ఇళ్ల నిర్మాణంలో అక్రమాలకు పాల్ప డి హౌసింగ్ శాఖను అవినీతికి అడ్డాగా మార్చేశారు. హౌసింగ్ శాఖను ప్రక్షాళన చేయడంతో పాటు పేదల ఒద రికీ సొంతింటి కల నెరవేర్చే బాధ్యతను కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షల కే ఇళ్ల నిర్మాణాన్ని పరిమితం చేశారన్నారు. గతంలో టీ డీపీ ప్రభుత్వం రూ.2.30 లక్షలు ఇస్తుంటే దానిని వైసీపీ తగ్గించిందని, ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక గిరిజనులకు రూ.75 వేలు పెంచి రూ.2.55 లక్షలు చే సినట్లు తెలిపారు. ఎస్సీ, బీసీలకు రూ.2.30 లక్షలకు పెంచి ఇళ్ల నిర్మాణానికి అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. గిరిజనుల కోసం అప్పట్లోనే ఇళ్లు మంజూరు చేసి కట్టించి ప్రజలకు అవసరమైన వసతులు కల్పించినట్లు తెలిపారు. మరికొన్ని గిరిజన కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కావాలని కోరుతున్నారు. భూముల విలువ పెరిగి భూసేకరణ కష్టంగా మారిందని.గిరిజనులకు ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి అవసర మైన చర్యలు తీసుకుంటామనిహామీ ఇచ్చా రు. దీనికి ముందు సోమిరెడ్డి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారిని దర్శిం చుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీ స్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ కోడూరు శ్రీనివాసులు రెడ్డి (చి నబాబి రెడ్డి), టీడీపీ కార్యకర్తలు, నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి

ఆక్రమణలో సాగు నీటి కాలువ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మండల పరిధిలోని దామర మడుగు నీటిపారుదల సంఘం అధ్యక్షులు బి.వెంకు రెడ్డి దామరమడుగు -పాటూరు మీదుగా కోవూరు వైపు వెళ్లే సాగునీటి కాలువను ఆక్రమించి కాలువపై కొబ్బరి మొక్కలను నాటడం ఆ గ్రామ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. స్థానికుల కథనం మేరకు.. ఆ గ్రామంలో కోవూరు కాలువకు ఆనుకొని వెంకురెడ్డికి చెందిన పొలాలు ఉన్నాయి. కాలువ పూడికతీత పనులను అదునుగా తీసుకొని సాగునీటి కాలువను ఆక్రమించి కొబ్బరి మొక్కలను నాటారు. విషయాన్ని గమనించిన గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం వాహనాలు వెళ్లేందుకు కాలువపై చదును చేయాల్సి ఉండగా ఆ స్థలంలో కొబ్బరి మొక్కలను నాటారు. ఈ విషయంపై ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

మొక్కలు నాటిన దృశ్యం

టిడిపి ఇన్‌ఛార్జుల ప్రమాణస్వీకారం

పజాశక్తి-సంగం

సంగంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో టిడిపి నాయకులు నూతనంగా ఎంపికైన టిడిపి మండల, క్లస్టర్‌స్థాయి, యూనిట్స్ స్థాయి, గ్రామస్థాయి, బూత్ స్థాయి కార్యవర్గ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. ముందుగా స్థానిక నేతలు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పమాలతో ఘన నివాళి అర్పించి.. కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన సభలో కార్యకర్తల ఆమోదంతో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఖరారు చేసిన మండల పార్టీ అధ్యక్షుడు బాణా శ్రీనివాసులురెడ్డితో పాటు పార్టీ బాధ్యులందరూ విధులను బాధ్యతగా నిర్వహిస్తామని ప్రమాణం చేశారు. తమను గుర్తించి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ,మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలకు ఎంపికైన నేతలంతా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రమాణకం చేస్తున్న నాయకులు

రైలు ఢీకొని యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని పడుగుపాడు రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఓ యువకుడు మతి చెందాడు. గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.రైల్వే పోలీసులు మతదేహాన్ని పరిశీలించి, మతుడు కోవూరు రైల్వే రోడ్డుకు చెందిన పెయ్యాల శ్రీనివాసులు (27)గా గుర్తించారు. ప్రాథమిక దర్యాప్తులో రైలు పట్టాలు దాటుతుండగా అతివేగంగా వెళ్తున్న రైలు ఢీకొన్నట్లు తేలింది.రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కావలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

స్వామిత్వ పథకంపై గ్రామసభ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని వరికుంటపాడు గ్రామ పంచాయతీలో స్వామిత్వ పథకంపై గ్రామసభ నిర్వహించారు. ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ ఎ.రామచంద్రయ్య పాల్గొని మాట్లాడుతూ స్వామిత్వ అంటే గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన సాంకేతికతతో గ్రామసర్వే, మ్యాపింగ్ ఇది గ్రామీణ ఆస్తులకు చట్టబద్ధమైన గుర్తింపును ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్న కేంద్ర ప్రభుత్వ పథకం అని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

సచివాలయాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-అనంతసాగరం

జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆదేశాల మేరకు, మండలంలోని మినగల్లు, కొత్తపల్లి, రేవూరు సచివాలయాల్లో ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ ఎ.రామచంద్రయ్య సందర్శించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని తప్పకుండా 100శాతం బయోమెట్రిక్ హాజరు ఉండాలన్నారు.

స్పోర్ట్స్‌మీట్ బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరు మండల కేంద్రంలోని ఎంఎస్ఆర్ గ్రౌండ్‌లో మనోహర్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నియోజకవర్గ స్థాయి అపస్మా స్పోర్ట్స్ మీట్ సందర్భంగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌ను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించి, ఎంఎల్ఎ చేతుల మీదుగా స్పోర్ట్స్ మీట్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ అపస్మా అధ్యక్షులు కె.వి.రత్నం, నియోజకవర్గ కరస్పాండెంట్స్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని మద్దూరుపాడు క్రాస్‌రోడ్డు వద్ద గురువారం హెల్మెట్ వాడకంపై కావలి రూరల్ పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూరల్ సి.ఐ. రాజేశ్వర రావు మాట్లాడుతూ హెల్మెట్ వాడకం వల్ల ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో ఎక్కువగా తలకు దెబ్బ తగలడం వల్లవాహన దారులు మృతి చెందుతున్నారని తెలిపారు. హెల్మెట్ వాడి ప్రాణాలను రక్షించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు తిరుమల్ రెడ్డి, బాజి బాబు, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు శాఖా గ్రంథాలయంలో నవంబర్ 14వ తేదీ నుండి 20 తేదీ వరకు 58వ జాతీయ గ్రంథా లయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ ఓ.శ్రీనివాసరాజు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి 20వ తేదీ ముగింపు సమావేశంలో పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రదానం ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠక ప్రజలు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు.